

రాగిజావ పంపిణీ

రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ఆరంభించిన జగనన్న గోరుముద్ద పథకంలో భాగంగా నూతనంగా రాగి జావ పంపిణీ కార్యక్రమాన్ని నరసరావుపేట, చిలకలూరిపేట, వినుకొండ నియోజకవర్గాల్లో మంగళవారం ఆరంభించారు. నాయకులు, అధికారులు, ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.

– సాక్షి నెట్‌వర్క్

- యడ్లపాడు జెడ్పీహైస్కూల్లో రాగిజావ పంపిణీ ప్రక్రియను ఎంపీపీ పిడతల ఝాన్సీ లాంఛనంగా ప్రారంభించారు.
- శావల్యాపురంలో స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల్లో రాగిజావను ఎంపీపీ ముండ్లమూరి సుహాసిని అనిల్‌కుమార్ ఆరంభించారు.
- చిలకలూరిపేట వార్డు పరిధిలోని డాక్టర్ ఎంసీ ఆర్ మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో రాగిజావ పంపిణీ కార్యక్రమాన్ని ఏడోవార్డు కౌన్సిలర్ చెమిటి గంటి పార్వతీదేవి ప్రారంభించారు.
- నరసరావుపేటలో విద్యార్థులు రాగిజావను స్వీకరించేందుకు విద్యార్థులకు కల్పవల్లి సేవా ట్రస్ట్ ఉచితంగా గ్లాసులను పంపిణీ చేసింది.
- రొంపిచర్ల మండలంలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మంగళవారం విద్యార్థులకు రాగిజావ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.
- నాదెండ్లలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు రాగిజావ పంపిణీ ప్రారంభమైంది.
- వినుకొండలో రాగి జావ పంపిణీ కార్యక్రమాన్ని ఎంఈఓ సయ్యద్ జఫ్రూల్లా ఆధ్వర్యంలో పట్టణంలోని హనుమాన్ నగర్, శృంగారవనం నందుగల ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం ప్రారంభించారు.
- బొల్లాపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో మంగళవారం జగనన్న గోరుముద్ద పథకంలో రాగిజావను విద్యార్థులకు ఎంపీపీ బత్తి రాములు పంపిణీ చేశారు.



రేపు కాదు.. మరెప్పుడైనా సిద్ధమే

అరవిందబాబుకు సవాల్ విసిరిన వైఎస్సార్‌సీపీ నాయకులు

నరసరావుపేట: తెలుగువారందరూ తమ మొదటి పండగ ఉగాది జరుపుకునే రోజున కాదు చర్చలకు రమ్మనమనేది..మరోరోజు ఎప్పుడైనా, ఎక్కడైనా, ఏ సమయంలోనైనా అవినీతిపై చర్చకు తాము సిద్ధమని వైఎస్సార్‌సీపీ నాయకులు పేర్కొన్నారు. ఉగాదిరోజున కోటప్పకొండ త్రికోటేశ్వరస్వామి సన్నిధిలో సిద్ధమంటూ టీడీపీ నాయకుడు డాక్టర్ చదలవాడ అరవిందబాబు సవాల్ చేయడాన్ని వైఎస్సార్‌సీపీ నాయకులు ఖండించారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశం అరవిందబాబు చిత్తశుద్ధిని ప్రశ్నించారు.







- **నేడు వేలంపాట**

వినుకొండ(నూజెండ్ల): స్థానిక ప్రభుత్వాసుపత్రిలో పనికిరాని ఇనుము, అల్యూమినియం, ప్లాస్టిక్ మొదలైన వస్తువులను బుధవారం ఉదయం 11 గంటలకు ఆసుపత్రి ఆవరణలో వేలం పాట నిర్వహిస్తున్నట్లు ఆస్పత్రి సూపరింటెండెంట్ బుచ్చిబాబు తెలిపారు. వివరాలకు 9848738833 నంబరును, ఆసుపత్రిలో సంప్రదించాలన్నారు.

- **మే 31న రామాలయం ప్రతిష్ఠ**

నాదెండ్ల: గణపవరం గ్రామంలో సుమారు రూ.2 కోట్ల వ్యయంతో పూర్తి రాతితో నిర్మించిన రామాలయ ప్రతిష్ఠా మహోత్సవం మే 31న జరగనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ప్రతిష్ఠా మహోత్సవానికి శ్రీ త్రిదండి చినజీయర్ స్వామి హాజరుకానున్నట్లు తెలిపారు.

- **నిరుపేద ముస్లిం వితంతువులకు చేయూత**

చిలకలూరిపేట: పవిత్ర రంజాన్ వంటి పర్వదినాల్లో నిరుపేద మహిళలను భాగస్వాములను చేయాలని అసిస్ట్ సేవా సంస్థ డైరెక్టర్ జాష్టి రంగారావు చెప్పారు. అసిస్ట్, కేఎస్ఏ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని 160 మంది ముస్లిం వితంతువులకు నిత్యావసరాలు, చీరెలు పంపిణీ చేశారు.

- **కేంద్రానివి కార్మిక వ్యతిరేక విధానాలు**

చిలకలూరిపేట: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంభిస్తోందని సీఐటీయూ మండల అధ్యక్షుడు పేరుబోయిన వెంకటేశ్వర్లు విమర్శించారు.ఏప్రిల్ ఐదోతేదీన నిర్వహించే ఢిల్లీ పోరాట ప్రదర్శనకు మద్దతుగా పట్టణంలోని పలు సెంటర్లలో ప్రచార కార్యక్రమం, కరపత్రాల పంపిణీ మంగళవారం నిర్వహించారు.

- **తిరునాళ్లకు పటిష్ట బందోబస్తు**

శావల్యాపురం: నేడు మండలంలోని బొందిలిపాలెం గ్రామంలో వేంచేసియున్నఅడవి పేరంటాళ్ళమ్మ తిరునాళ్ల వేడుకలకు పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు వినుకొండ రూరల్ సీఐ రమేష్‌బాబు తెలిపారు.

- **ఉగాది శుభాకాంక్షలు**

నరసరావుపేట: నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి నూతన తెలుగు సంవత్సరాది ఉగాది శుభాకాంక్షలను మంగళవారం తెలియచేశారు.















